తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 94
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
మంగళవారం, 17-10-2023

విలేకర్లు కావలెను
జయభేరి దినపత్రిక,
జయభేరి ఛానల్ లో
నిఖార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా ?
మీ కలాలకు పదును పెట్టండి....
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me


## ఇజ్రాయెల్ కు అమెరికా హెచ్చరిక



**జయభేరి, న్యూ డిల్లీ, అక్టోబర్ 16**


ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధంపై అమెరికా తన వైఖరి మార్చుకుంది. హమాస్ దాడులు ప్రారంభం కాగానే ఇజ్రాయెల్‌కు అగ్రరాజ్యం పూర్తి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అండగా ఉంటామని అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. ఇజ్రాయెల్‌పై జరిగిన దాడులను శత్రువులెవరూ ఉపయోగించుకోవద్దని హెచ్చరించారు కూడా. ఈ క్రమంలో హమాస్‌తో పోరాడటానికి ఇజ్రాయెల్‌కు బైడెన్ అన్నిరకాలుగా సహాయ సహకారాలూ అందిస్తూ వచ్చారు. అయితే, ఇప్పుడు ఉన్నట్టుండి బైడెన్ మాట మార్చారు.గాజాపై భూదాడులకు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్‌కు బైడెన్ తాజాగా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. గాజా స్ట్రిప్ ను ఆక్రమించొద్దంటూ ఆ దేశ (ఇజ్రాయెల్) అధ్యక్షుడిని హెచ్చరించారు. ఇజ్రాయెల్‌లో హమాస్ దాడుల కారణంగా ఇప్పటి వరకూ మొత్తం 1400 మందికిపైగా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అందులో 30 మందిదాకా అమెరికన్ పౌరులు మిగతా 2 లో

## చంద్రయాన్ టెక్నాలజీపై అమెరికా ఆసక్తి



**జయభేరి, బెంగళూరు, అక్టోబరు 16 :**

చంద్రయాన్ 3 ప్రయోగం భారతదేశం ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసింది. ఇప్పటి వరకు ఏ దేశానికి సాధ్యం కాని చంద్రుడి దక్షిణ ధృవంపై తొలి సారిగా సేఫ్ ల్యాండింగ్ చేసి, దక్షిణ ధృవంపై కాలు మోపిన తొలి దేశంగా చరిత్ర సృష్టించింది. అగ్రదేశాలు సైతం ఆశ్చర్యపోయేలా ప్రయోగాన్ని విజయవంతం చేసింది. అతి తక్కువ ఖర్చుతో ప్రపంచంలో ఏ ఇతర దేశానికి సాధ్యం కాని విధంగా చంద్రయాన్ 3ని విజయంతం చేసి అంతరిక్ష రంగంలో తనదైన ముద్ర వేసింది. అంతేకాదు భారత టెక్నాలజీని మరో లెవల్‌కు వెళ్లింది. భారత్ చంద్రయాన్ 3ని విజయంతంగా ప్రయోగించడంతో భారత టెక్నాలజీపై మిగతా 2 లో




# భువనగిరిలో ఐటీ పార్క్..
# ఇండస్ట్రియల్ పార్క్

పొరపాటున కాంగ్రెస్ మళ్లీ వస్తే కౌలు రైతులు, వీఆర్వోలు వస్తారు.. వకీలు, కోర్టుల చుట్టూ తిరగాలే.. కరెంటు మాయమైతది.. దళితబంధు ఆగమైతది.. దళారుల రాజ్యమే వస్తది జాగ్రత్త.. భువనగిరి సభలో సీఎం కెసిఆర్.. 'యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని ఎలా అభివృద్ధి చేసుకున్నామో.. ఈ జిల్లా భవిష్యత్‌లో అద్భుతంగా బంగారు తునకలాగ తయారయ్యే పరిస్థితి ఉంది. తెలంగాణ రాక ముందు చాలామంది సన్నాసులు అవాకులు, చెవాకులు పేలారు. తెలంగాణ వస్తే ధరలు పడిపోతాయని చెప్పారు. ఇవాళ భూముల ధరలు ఎటున్నయో మీకు తెలుసు. యాదగిరిగుట్ట దగ్గర అయితే పొద్దునో రేటు.. సాయంత్రమైతే ఓ రేటు.. రాత్రయితే ఓ రేటు ఉన్నది. కోట్లలో రూపాయలు పలుకుతున్నది. తెలంగాణలో బ్రహ్మాండంగా భూములు పెరుగుతున్నయ్. భూములేని వారికి న్యాయం జరగాలని బీమా, సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మిని ప్రకటించాం. మళ్లీ గెలిపిస్తే తప్పకుండా భువనగిరి అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాం. మళ్లీ ఎన్నికల తర్వాత బస్వాపూర్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు పెద్ద మీటింగ్ పెట్టి మీ అందరి దర్శనం చేసుకుంటా. పైళ్ల శేఖర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను' అంటూ పిలుపునిచ్చారు.




## డిసెంబర్ లోపు వచ్చేస్తున్నా..

**జయభేరి, విశాఖపట్టణం, అక్టోబరు 16 :**

విశాఖ నుంచే పాలన సాగించనున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. డిసెంబరులోపు విశాఖకు మారనున్నట్లు తెలిపారు. అన్ని రంగాల్లో విశాఖ అభివృద్ధి చెందుతున్న ఆయన, రాష్ట్రంలోనే విశాఖ పెద్ద నగరం అని అన్నారు. పరిపాలనా విభాగం అంతా విశాఖకు మారనున్నట్లు వెల్లడించారు. విశాఖ రిషికొండలోని ఐటీ హిల్స్ లో ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని సోమవారం సీఎం జగన్ ప్రారంభించారు. ఈ క్రమంలో 4,160 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నట్లు తెలిపారు. తొలుత వెయ్యి మందికి ఉద్యోగాలు దక్కే అవకాశం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగుళూరు మాదిరిగా విశాఖ ఐటీ హబ్ గా మారబోతుందని సీఎం తెలిపారు. సాగర తీరం ఎడ్యుకేషన్ హబ్ గా మారిందన్నారు. విశాఖలో 8 యూనివర్సిటీలు, 4 మెడికల్ కాలేజీలు, 14 ఇంజినీరింగ్, 12 డిగ్రీ కాలేజీలు ఉన్నాయని, ప్రతీ ఏడాది 15 వేల మంది ఇంజినీర్లు తయారవుతున్నారని చెప్పారు.ఏపీలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఒక్క పోన్ కాల్ తో ఎలాంటి సదుపాయాలు కావాలన్నా కల్పిస్తానని హామీ ఇచ్చారు. విశాఖలో విస్తారంగా అవకాశాలున్నట్లు వెల్లడించారు. విశాఖలో ఇన్ఫోసిస్ సెంటర్ ప్రారంభం అనంతరం సీఎం జగన్ పరవాడ సెజ్ లో ఫార్మా యూనిట్ ను ప్రారంభించారు. అలాగే 6 బీచ్ క్లీనింగ్ యంత్రాలను సైతం ప్రారంభించారు.

## వరంగల్ లో ట్రయాంగిల్ ఫైట్




**జయభేరి, వరంగల్, అక్టోబరు16 :**

వరంగల్ జిల్లాలోని నర్సంపేట్ నియోజకవర్గంలో ఆరు మండలాలు ఉన్నాయి. నర్సంపేట, చెన్నరావుపేట, ఖానాపురం, దుగ్గొండి, నల్లబెల్లి, నెక్కొండ. మొత్తం ఓటర్లు 2,18,293. వీరిలో పురుషులు 1,08,019, మహిళలు 1,10,271 ఉన్నారు. ఈ నియోజకవర్గం నుంచి 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయనకు 76,144 ఓట్లు రాగా.. టీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డికి 57,768 ఓట్లు పడ్డాయి. 2014లో కాంగ్రెస్ టిక్కెట్ రాకపోకవడం.. ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలిచారు మాధవరెడ్డి. 2014లో గెలిచిన తర్వాత ఆయన కాంగ్రెస్ లో చేరారు. ఇక.. 2018 ఎన్నికల్లో సీన్ రివర్స్ అయ్యింది. 2018లో బీఆర్ఎస్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిగతా 2 లో

## నాగం.. ఆగం



**జయభేరి, మహబూబ్ నగర్, అక్టోబరు 16 :**

కాలం కలిసి రాకపోతే తాడు కూడా పామై కరుస్తుందని ఒక సామెత. రాజకీయాల్లో కూడా ఈ సామెత వర్తిస్తుంది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఏలుతున్న కాలంలో తూళ్ళ దేవేందర్ గౌడ్ హోం శాఖ మంత్రిగా చక్రం తిప్పారు. కాలం గడిచిన తర్వాత ఆయన ఇప్పుడు తన ఇంటికే పరిమితం అయిపోయారు. నాగం జనార్ధన్ రెడ్డి కూడా అప్పట్లో చక్రం తిప్పిన వాడే. కానీ పరిస్థితులు కలిసి రాక ఇప్పుడు ఆగమాగం అయిపోతున్నాడు. నాగం రాజకీయాల్లో ఉన్నప్పుడు ఓ పిల్ల బచ్చా లాగా ఉన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అన్నీ తానయి వ్యవహరిస్తున్నాడు. ఇద్దరూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందినవారైనప్పటికీ.. రాజకీయాల్లో ఎంత తేడా? ఎక్కడి నాగం, ఎక్కడి రేవంత్?2023 సాధారణ ఎన్నికలకు ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకటించింది.. ఇందులో కొడంగల్ తర్వాత అత్యంత ఆసక్తికరంగా మిగతా 2 లో



## కేసీఆర్.. హరీశ్‌రావు.. కేటీఆర్ టార్గెట్

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 16 :**

కొడితే ఏనుగు కుంభస్థలాన్ని కొట్టాలి... అన్నట్టు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు భారీ స్కెచ్ వేస్తున్నాయి. రెండు పార్టీలకూ కొరకరాని కొయ్యలా తయారైన గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లతోపాటు కామారెడ్డి నియోజకవర్గాల్లో ముగ్గురు ముఖ్యనేతలే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. రాష్ట్రం మొత్తం గెలిస్తే ఒక లెక్కా.. ఈ నాలుగు మరో లెక్కా అనేలా కసరత్తు చేస్తున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టే లక్ష్యంతో కమలనాథులు వేసిన మాస్టర్ ప్లాన్ మైండ్ బ్లోయింగ్ అనేలా ఉంది.అధికార బీఆర్ఎస్‌లో స్టార్ అండ్ స్ట్రాంగ్ లీడర్స్ ముగ్గురే ముగ్గురు. ఓటమెరుగని ఈ నేతలపై పోటీ చేయడం అంటేనే విపక్ష పార్టీలకు సవాల్.. డిపాజిట్ దక్కించుకోవడమే పెద్ద టాస్క్. వాళ్లే సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు.. మరోసారి ఈ ముగ్గురి గెలుపుపై ఎవరికీ అనుమానం లేదు. వారిలో ఎవరికి ఎక్కువ మెజార్టీ వస్తుందనేదే ఎప్పుడూ తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరిగే చర్చ. సీఎం కేసీఆర్ రాజకీయాల్లో ప్రవేశించిన 1983లో తప్ప.. ఎప్పుడూ ఓటమి అన్నది మిగతా 2 లో

## సెటిలర్ల ఓటు ఎలా?



**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 16 :**

తెలంగాణలో ఎన్నికల సందడి నెలకొంది. ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. అన్ని రాజకీయ పక్షాలు అస్త్ర శాస్త్రాలను సిద్ధం చేస్తున్నాయి. ఎన్నికల వ్యూహాల్లో తలమునకలై ఉన్నాయి. సమర్థులను బరిలో దించేందుకు కసరత్తు చేస్తున్నాయి. బలమైన అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. ఇప్పటికే అధికార బి ఆర్ ఎస్ తొలి విడత జాబితాను ప్రకటించింది. అటు కాంగ్రెస్ తో పాటు బిజెపి సైతం టిక్కెట్లు ఖరారు చేసే పనిలో పడ్డాయి. తెలంగాణ ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. అన్ని మిగతా 2 లో

ప్రభాత జయభేరి
jayabheridaily.com

▸▸ మొదటిపేజీ తరువాయి

## ఇజ్రాయెల్ కు అమెరికా హెచ్చరిక

కూడా ఉన్నారు. ఈ క్రమంలో సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో బైడెన్ మాట్లాడుతూ.. గాజా స్ట్రిప్‌ను పూర్తి స్థాయిలో ఆక్రమించుకోవడాన్ని తాము సమర్థించబోమని స్పష్టం చేశారు. గాజాను ఆక్రమించడం చాలా పెద్ద తప్పే అవుతుందని తాను భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.'గాజాలో ఏం జరుగుతోందో నా కోణంలో చెప్పాలంటే.. అక్కడి పాలస్తీనా ప్రజలందరికీ హమాస్ ఉగ్రవాద సంస్థ ప్రాతినిథ్యం వహించదు. కాబట్టి గాజా స్ట్రిప్‌ను ఇజ్రాయెల్ మళ్లీ ఆక్రమించుకుంటే అది పెద్ద తప్పే అవుతుంది. ఇజ్రాయెల్ యుద్ధ నియమాలకు వ్యతిరేకంగా ముందుకు వెళ్లదని నేను విశ్వసిస్తున్నాను' అని బైడెన్ వ్యాఖ్యానించారు. అయితే, ఆ ప్రాంతంలో ఉగ్రవాదులను ఏరిపారేయాల్సిన అవసరం చాలా ఉందని బైడెన్ అభిప్రాయపడ్డారు.

**ఇరాన్ హెచ్చరికలు..**

గాజాపై బాంబు దాడులు ఆపకపోతే తాము యుద్ధంలోకి దిగాల్సి వస్తుందని ఇజ్రాయెల్‌ను ఇరాన్ హెచ్చరించింది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితి ద్వారా ఇజ్రాయెల్‌కు ఇరాన్ ఓ ప్రైవేటు సందేశం పంపిందని జెరూసలేం పోస్టు ఆదివారం వెల్లడించింది. గాజాపై ఇజ్రాయెల్ సైన్యం బాంబు దాడులు ఆపాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని ఇరాన్ అందులో హెచ్చరించింది. ఐరాస సమన్వయకర్త టోర్ వెన్నెస్ల్యాండ్‌ను ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి హుస్సేన్ లెబనాన్ రాజధాని బీరుట్‌లో కలిసారు. యుద్ధ పరిస్థితిపై చర్చించారు.

## చంద్రయాన్ టెక్నాలజీపై అమెరికా ఆసక్తి

అందరికి ఆసక్తి ఏర్పడింది. ఆ సాంకేతికత ఏంటో తెలుసుకోవడానికి అమెరికా సైతం ఆసక్తి చూపింది. ఈ విషయాన్ని ఇస్రో చీఫ్ సోమనాథ్ వెల్లడించారు. తాజాగా మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామేశ్వరంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి సోమనాథ్ ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ.. చంద్రయాన్ 3 విజయం తర్వాత అమెరికా స్పేస్ నిపుణులు, నాసా అధికారులు భారత టెక్నాలజీ గురించి అడిగినట్లు చెప్పారు. చంద్రయాన్3 వ్యోమనౌక అభివృద్ధి కార్యక్రమాలు చూసిన తర్వాత భారత్ తమతో అంతరిక్ష సాంకేతికతను పంచుకోవాలని నాసా జెట్ ప్రొపెల్షన్ ల్యాబోరెటరీ నిపుణులు కోరారని సోమనాథ్ వెల్లడించారు.భారత్ ప్రయోగించిన చంద్రయాన్ 3 గురించి తెలుసుకోవాడానికి నాసా నుంచి ఆరుగురు నిపుణులు వచ్చినట్లు చెప్పారు. వారికి చంద్రయాన్ 3 ప్రయోగం గురించి పూర్తిగా వివరించినట్లు చెప్పారు. చంద్రయాన్ 3 ప్రయోగాన్ని ఇస్రో ఎలా రూపొందించింది? దాని కోసం ఇస్రో ఇంజినీర్లు ఏ విధంగా కష్టపడ్డారు? చంద్రుడిపై ఏ విధంగా సేఫ్ ల్యాండింగ్ చేయనున్నారు. సహా వివిధ విషయాలను వారికి వివరించినట్లు తెలిపారు. అనంతరం ఇస్రో తయారు చేసిన సాంకేతిక పరికరాలను పరిశీలించిన నాసా నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేశారని, అవి చాలా తక్కువ ఖర్చుతో, నిర్మాణానికి సులభంగా, అత్యాధునిక సాంకేతికతతో ఉన్నాయని కితాబిచ్చినట్లు తెలిపారు.

## వరంగల్ లో ట్రయాంగిల్ ఫైట్

సుదర్శనరెడ్డి.. కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాదవరెడ్డిపై 16,949 ఓట్ల మెజార్టీతో గెలిచారు. సుదర్శనరెడ్డికి 94,135 ఓట్లు రాగా, మాదవరెడ్డికి 77,186 ఓట్లు వచ్చాయి. 2023 ఎన్నికల్లో కూడా పెద్ది సుదర్శన్‌రెడ్డికే టికెట్ ఇచ్చింది బీఆర్ఎస్. పరకాల నియోజకవర్గం... ఇక్కడ మొత్తం ఓటర్లు 1,77,098. వీరిలో పురుషులు 89,594. మహిళా ఓటర్ల సంఖ్య 89,594. గత రెండు ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా చల్లా దర్మారెడ్డి విజయం సాధించారు. 2014లో టీడీపీ తరపున గెలిచిన చల్లా ధర్మారెడ్డి, ఆ తర్వాత టీఆర్ఎస్‌లో చేరారు. 2018లో టీఆర్ఎస్ పక్షాన పోటీ చేసి సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి.. మాజీ మంత్రి కొండా సురేఖపై 46,519 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో ధర్మారెడ్డి 1,05,903 ఓట్లు సాధించగా.. కొండా సురేఖకు 59,384 ఓట్లు లభించాయి. 2014 ఎన్నికల్లో వరంగల్ తూర్పు నుంచి టీఆర్ఎస్ తరపున గెలిచిన కొండా సురేఖ... 2018 ఎన్నికల ముందు పార్టీ నాయకత్వంపై అలిగి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ తరపున పరకాల నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఈసారి కూడా చల్లా ధర్మారెడ్డికే బీఆర్ఎస్ టికెట్ ఇచ్చింది.తూర్పు వరంగల్ నియోజకవర్గంలో ఉన్నది రెండే మండలాలు. మొత్తం ఓటర్ల సంఖ్య 2,11,660. వీరిలో పురుషులు 1,03,981. మహిళలు 1,07,677. వరంగల్ తూర్పు నియోజకవర్గం ఆది నుంచి కాంగ్రెస్‌కు కంచుకోట. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రెండుసార్లు టీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. రాష్ట్ర విభజన తర్వాత మాజీ మంత్రి కొండా సురేఖ టీఆర్ఎస్‌లో చేరారు. 2014లో టీఆర్ఎస్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు కొండా సురేఖ. మంత్రిగా ఉన్న బసవరాజు సారయ్యను 55,085 ఓట్ల ఆధిక్యతతో ఓడించారు. 2018లో జరిగిన ఎన్నికల్లో ఆమెకు టికెట్ ఇవ్వలేదు. అప్పుడు మేయర్‌గా ఉన్న నన్నపనేని నరేందర్ టీఆర్ఎస్ తరపున పోటీచేసి విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో నరేంద్రకు 83,922 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ తరపున పోటీ చేసిన వద్దిరాజు రవిచంద్రకు 55,140 ఓట్లు దక్కాయి. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి నన్నపనేని నరేందర్ బరిలో ఉన్నారు. వర్థన్నపేట నియోజకవర్గం... ఎస్సీ రిజర్వుడ్. ఇక్కడ మొత్తం ఓటర్లు 1,54,269. వీరిలో పురుషులు 76,024. మహిళలు 78,236. గత రెండు ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ గెలిచింది. 2014లో సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కె.శ్రీధర్‌ను టీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ 86,349 ఓట్ల మెజారిటీతో ఓడించారు. ఆరూరి రమేష్ 2009 ఎన్నికల్లో స్టేషన్ ఘన్పూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయినా, 2014లో వర్ధన్నపేటలో విజయం సాధించారు. 2018 కూడా ఆరూరి రమేష్‌దే విజయం. 2018 ఎన్నికల్లో ఆరూరి రమేష్‌కు 1,31,252 ఓట్లు లభించాయి. టీజేఎస్ అభ్యర్థి పగిడిపాటి దేవయ్య రెండో స్థానంలో నిలిచారు. 2023 ఎన్నికల్లోనూ వర్థన్నపేట టికెట్‌ను అరూరి రమేష్‌కే ఇచ్చింది బీఆర్ఎస్

## చంద్రబాబును విడుదల చేయాలి

**జయభేరి, తిరుపతి, అక్టోబరు 16 :**

చంద్రబాబుపై కేసు నమోదు చేయడం తప్పు.. బాబు చాలా మంచివాడు.. తక్షణమే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్.. రాహుల్ గాంధీ లాగా , చంద్రబాబును ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు.. చంద్రబాబును 37 రోజులుగా జైలులో పెట్టడం తప్పు.. వ్యక్తిగతంగా ఆయన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు... కోర్టుల్లో రాజకీయ జోక్యం ఎక్కువగా కనిపిస్తోందన్నారు.. చంద్రబాబును తక్షణమే జైలు నుంచి విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు తప్పు చేసినట్లు రుజువులు ఉన్నాయా? అని నిలదీశారు. చంద్రబాబు పై కేవలం ఆరోపణలు మాత్రమే ఉన్నాయని గుర్తుచేశారు.వాజ్ పాయ్, పీవీ నరసింహారావు కుట్రల ఫలితంగా అప్పట్లో అద్వానీపై కేసులు పెట్టారన్నారు చింతా మోహన్.. దాని ఫలితంగా అద్వానీ ప్రధాని కాలేక పోయారన్నారు. మరోవైపు.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందనే నమ్మకాన్ని వ్యక్తం చేశరాఉ.. తెలంగాణలో 75 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు. ఇక, తమిళనాడు తరహా రాజకీయాలు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయి.. కాంగ్రెస్ తో జతకట్టిన పార్టీనే అధికారంలోకి వస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ జనసేన పొత్తును ఆహ్వానిస్తున్నాం అన్నారు. 10 నుంచి 15 శాతం ఓటు బ్యాంకు ఏపీలో కాంగ్రెస్ కు పెరిగిందన్నారు. మా పార్టీతో కలసిన వారు తప్పకుండా అధికారంలోకి వస్తారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ 2005లో రాజ్యంగ సవరణ ద్వారా చట్టం చేసి 27శాతం ఓబీసీ లకు రిజర్వేషన్లు ఇచ్చింది.. 75 సంవత్సరాల్లో ఓబీసీలు రాజకీయంగా ముందుకు వెళ్లలేదన్నారు. రాజకీయంగా కూడా అన్ని రాజకీయ పక్షాలు ఓబీసీలకు రిజర్వేషన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్.

# భువనగిరిలో ఐటీ పార్క్.. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం

**జయభేరి, యదాద్రి భువనగిరి, అక్టోబర్ 16 :**



'యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని ఎలా అభివృద్ధి చేసుకున్నామో.. ఈ జిల్లా భవిష్యత్‌లో అద్భుతంగా బంగారు తునకలాగ తయారయ్యే పరిస్థితి ఉంది. తెలంగాణ రాక ముందు చాలామంది సన్నాసులు అవాకులు, చెవాకులు పేలారు. తెలంగాణ వస్తే ధరలు పడిపోతాయని చెప్పారు. ఇవాళ భూముల ధరలు ఎటున్నయో మీకు తెలుసు. యాదగిరిగుట్ట దగ్గర అయితే పొద్దునో రేటు.. సాయంత్రమైతే ఓ రేటు.. రాత్రయితే ఓ రేటు ఉన్నది. కోట్లలో రూపాయలు పలుకుతున్నది. తెలంగాణలో బ్రహ్మాండంగా భూములు పెరుగుతున్నయ్. భూములేని వారికి న్యాయం జరగాలని బీమా, సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మిని ప్రకటించాం. మళ్లీ గెలిపిస్తే తప్పకుండా భువనగిరి అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాం. మళ్లీ ఎన్నికల తర్వాత బస్వాపూర్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు పెద్ద మీటింగ్ పెట్టి మీ అందరి దర్శనం చేసుకుంటా. పైళ్ల శేఖర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను' అంటూ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ కౌలు రైతులు అంటూ రాగాలు తీస్తుందని.. పొరపాటున కాంగ్రెస్ మళ్లీ వస్తే కౌలు రైతులు, వీఆర్వోలు, మళ్లీ భూములు రికార్డులకు ఎక్కించడంతో రైతుల భూములు ఆగమవుతాయని సీఎం కేసీఆర్ హెచ్చరించారు. భువనగిరిలో సభలో పాల్గొని మాట్లాడారు. 'కౌలు రైతు అంటే వ్యవసాయం చేసుకునేందుకు భూమిని మరొకరికి కిరాయికి ఇస్తాం. హైదరాబాద్‌లో భూములను కిరాయికి ఇస్తరు. ఇక్కడెందుకు కబ్జాదారుల పేరు రాయరు. రైతులు అగ్గువకు దొరికారు.. రైతులతో ఆటాడుకోవచ్చనే దురుద్దేశంతో.. రైతులను ఇబ్బందుల పాలు చేసిన కాంగ్రెస్ రాజ్యం మళ్లీ రావాలా..? మళ్లీ పాత బాధలు కలగాలా? దయచేసి రైతు సోదరులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్న కాంగ్రెస్ దెబ్బపడుతుంది. మళ్లీ పాత పైరవీకారులు వస్తరు.. వీఆర్వోలు వస్తరు.. రికార్డులు మారుతయ్.. చాలా పెద్ద ప్రమాదం పొంచి ఉంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి' అన్నారు.

**నేను రైతుబిడ్డనే..**

'నేను కూడా రైతుబిడ్డనే. నేను కూడా వ్యవసాయం చేస్తాను. ముఖ్యమంత్రిగా ఉన్నా వట్టిగ ఉంటలేను. రైతుల బాధలు నాకు తెలుసుకాబట్టి మూడేళ్లు కష్టపడి అందరినీ ఒప్పించి ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చాం. ఇంటి నుంచిపోతే పొద్దున 15 నిమిషాల్లో మండల కేంద్రంలో రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకొని కడుపులో చల్లక దలకుండా ఇంటికి వస్తున్నం. మళ్లీ మునుపటి పరిస్థితి వస్తే చాలా ప్రమాదం ఉంటుంది. ఇంకొక మాట కూడా మనవి చేస్తున్నా. ఇవాళ అనేక రంగాల్లో తెలంగాణ బాగుపడ్డది. మన రాష్ట్రం ఏర్పడిన నాడు దారి తెల్వదు. దారి తెలియదు.. కారుచీకటి. కరెంటు లేదు. సాగు, తాగునీరు లేదు ఎన్నో కష్టాలు ఉండే. దారి పట్టుకొని ప్రయత్నం చేస్తే బాగుపడ్డాం. ఇవాళ 24 గంటల కరెంటు ఇచ్చే ఒకేఒక రాష్ట్రం తెలంగాణ. రైతులకు ఎందుకు 24గంటలకు కరెంటు అంటున్నరు. కేసీఆర్ వేస్ట్‌గా ఇస్తున్నడు.. మూడునాలుగు గంటలు ఇస్తే చాలు పొలాలు పారుతయ్ అని చెబుతున్నరు. చాలా పెద్ద ప్రమాదం పొంచి ఉంది' అని హెచ్చరించారు.

**పైరవీకారుల మంద వస్తుంది..**

'ఒక వేళ బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తే ఖచ్చితంగా ధరణిపోయి పైరవీకారుల మంద వస్తుంది. వకీలు, కోర్టుల చుట్టూ తిరగాలే. కరెంటు మాయమైతది.. దళితబంధు ఆగమైతది. దళారుల రాజ్యమే వస్తది జాగ్రత్త. అప్రమత్తంగా ఉండాలి. బోనగిరి నియోజకవర్గం అద్భుతమైన నియోజకవర్గం. హైదరాబాద్, ఘట్కేసర్ దాటితే 25 కిలోమీటర్లలోనే ఉంటుంది. మొన్ననే కేటీఆర్‌కు చెప్పాను.. బోనగిరి కూడా ఐటీహబ్ చేసి ఇక్కడ ఐటీ పరిశ్రమలు రావాలి. కాలుష్య రహిత పరిశ్రమలు తీసుకోవాలని అని చెప్పడం జరిగింది. త్వరలోనే ఎన్నికల తర్వాత బోనగిరికి స్పెషల్ ఐటీ పార్క్ పెట్టించే బాధ్యత నాది. ఇండస్ట్రియల్ పార్క్‌ను కూడా పెట్టించే బాధ్యత నాది. వేలాది మందికి ఉద్యోగాలు దొరుకుతయ్. నాకున్న సర్వే రిపోర్టుల ప్రకారం బోనగిరి నియోజకవర్గంలో 50వేల ఓట్లకుపైగా మెజారిటీతో గెలువబోతున్నామనే సమాచారం నాకుంది. శేఖర్‌రెడ్డి వేరే చోట సభ పెట్టాలని చెబితే.. నాకు సెంటిమెంట్ ఖచ్చితంగా ఇక్కడే పెడతామని చెప్పడం జరిగింది' అన్నారు.

**పొన్నాలకు చప్పట్లతో స్వాగతం పలకాలి..**

'పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్‌లో జనగామలో జాయిన్ అయ్యారు. ఆయనకు చప్పట్లతో ఘనస్వాగతం పలకాలి. కాంగ్రెస్‌లో విసిగి.. వేసారి.. కనీస గౌరవం లేదని చెప్పి.. సంస్కారం లేకుండా ఆ పార్టీ తయారైందని చెప్పి.. కేసీఆర్ నాయకత్వంలో నేను కూడా తెలంగాణ అభివృద్ధి కోసం పని చేస్తానని సీనియర్ నేత మనకు ఆశీస్సులు వచ్చి బీఆర్ఎస్‌కు వచ్చారు. ఆయనకు మన అందరి పక్షాన స్వాగతం పలుకున్నాం. అందరినీ కోరేది ఒక్కటే. బీఆర్ఎస్‌ను గెలిపించండి. శేఖర్‌రెడ్డిని దీవించండి. మనకు కులం, మతం, జాతి భేదం లేదు. నిన్న ఎన్నికల ప్రణాళిక ప్రకటించాం. అన్ని వర్గాలను కవర్ చేశాం. మహిళలకు సాధికారత తీసుకువచ్చాం. 93లక్షల తెల్లరేషన్‌కార్డులు ఉన్న అందరికీ కేసీఆర్ బీమా వస్తుంది. అదేవిధంగా అందరికీ సన్నబియ్యం వస్తయ్ నా మాటగా హామీ ఇస్తున్నా. మిగతా కార్యక్రమాలు ఏవి జరుగుతున్నాయో అవన్నీ కొనసాగిస్తూ.. కార్యక్రమాలను మీకు అందిస్తాం' అన్నారు.

**భువనగిరిలో ఐటీ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం**

'యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని ఎలా అభివృద్ధి చేసుకున్నామో.. ఈ జిల్లా భవిష్యత్‌లో అద్భుతంగా బంగారు తునకలాగ తయారయ్యే పరిస్థితి ఉంది. తెలంగాణ రాక ముందు చాలామంది సన్నాసులు అవాకులు, చెవాకులు పేలారు. తెలంగాణ వస్తే ధరలు పడిపోతాయని చెప్పారు. ఇవాళ భూముల ధరలు ఎటున్నయో మీకు తెలుసు. యాదగిరిగుట్ట దగ్గర అయితే పొద్దునో రేటు.. సాయంత్రమైతే ఓ రేటు.. రాత్రయితే ఓ రేటు ఉన్నది. కోట్లలో రూపాయలు పలుకుతున్నది. తెలంగాణలో బ్రహ్మాండంగా భూములు పెరుగుతున్నయ్. భూములేని వారికి న్యాయం జరగాలని బీమా, సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మిని ప్రకటించాం. మళ్లీ గెలిపిస్తే తప్పకుండా భువనగిరి అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాం. మళ్లీ ఎన్నికల తర్వాత బస్వాపూర్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు పెద్ద మీటింగ్ పెట్టి మీ అందరి దర్శనం చేసుకుంటా. పైళ్ల శేఖర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను' అంటూ పిలుపునిచ్చారు.

▸▸ మొదటిపేజీ తరువాయి

## సెటిలర్ల ఓటు ఎలా?

పార్టీలు గెలుపు పై ధీమా కనబరుస్తున్నాయి. బిగ్ ఫైట్ నెలకొన్న నేపథ్యంలో ఇప్పుడు సెటిలర్స్ ఓట్లు కీలకంగా మారాయి. హైదరాబాద్ నగరం తో పాటు ఏపీ సరిహద్దు నియోజకవర్గాల్లో పోటీ ఆసక్తికరంగా మారింది. ఇక్కడ సెటిలర్స్ ఓట్లు ఎటు వెళ్తాయో వారిదే గెలుపు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ పోటీకి సిద్ధమవుతోంది. జనసేన సైతం 32 నియోజకవర్గాల్లో బరిలో దిగుతున్నట్లు ప్రకటించింది. దీంతో ఇప్పుడు వైసీపీ పాత్ర ఏమిటి అన్నది తెలియాల్సి ఉంది.వైసిపి కోసం బిజెపితో పాటు బీఆర్ఎస్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. సెటిలర్స్ తోపాటు రెడ్డి సామాజిక వర్గం ఓటర్లు వైసీపీ మద్దతు దారులుగా ఉన్నారు. వారిని తమ వైపు తిప్పుకోవడం ద్వారా అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలన్నది రాజకీయ ప్రక్షాళన ప్లాన్. అయితే జగన్ ఎవరికి మద్దతు ఇస్తారు అన్నది ప్రశ్నార్ధకంగా మిగిలింది. అటు కెసిఆర్ తో పాటు.. ఇటు బిజెపి అగ్రనేతలతో జగన్ కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో ఎవరికివారుగా జగన్ తమకే మద్దతు తెలుపుతారన్న ధీమాతో ఉన్నారు. ఏపీ రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఎవరికి మద్దతు తెలపాలో తెలియక జగన్ సతమతమవుతున్నట్లు తెలుస్తోంది.2014, 2019 ఎన్నికల్లో ఏపీలో వైసిపి అధికారంలోకి రావాలని కెసిఆర్ ఆకాంక్షించారు. 2014లో అది వీలుపడలేదు. అందుకే 2019లో వైసీపీకి కెసిఆర్ బాహటంగానే సహాయం చేశారు. ఎప్పటి వరకు తమ స్నేహాన్ని కొనసాగిస్తున్నారు. ఎక్కడా వైరం పెట్టుకున్న సందర్భాలు లేవు. అదే సమయంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వైసీపీ అన్ని విధాలా సహాయం చేస్తూ వస్తోంది. అటు కేంద్ర పెద్దల ప్రోత్సాహం జగన్కు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఏపీలో రాజకీయ పరిస్థితుల దృష్ట్యా బిజెపి మద్దతు కోరితే.. జగన్ అందించాల్సిన అనివార్య పరిస్థితి ఉంది. అదే జరిగితే గత ఎన్నికల్లో సహకరించిన కెసిఆర్ విషయంలో జగన్ ఎలా డీల్ చేస్తారన్నది తెలియాలి.

## కేసీఆర్.. హరీశ్‌రావు.. కేటీఆర్ టార్గెట్

ఎరుగలేదు. 1985 నుంచి అటు అసెంబ్లీ, ఇటు లోక్ సభ.. ఎన్నిక ఏదైనా గెలుపు కేసీఆర్ సొంతం అవుతూ వస్తోంది. ఆయన ఎదుర్కొన్న తొలి ఎన్నికల్లో తప్ప మరెప్పుడూ ఓటమన్నదే ఎదురు కాలేదు. సిద్ధిపేట నుంచి రాజకీయాల్లోకి వచ్చిన సీఎం కేసీఆర్.. తెలంగాణ ఆవిర్భావం తర్వాత గజ్వేల్ నియోజకవర్గానికి మారారు. గత రెండు ఎన్నికల్లోనూ సీఎం గజ్వేల్ నుంచే గెలిచారు. ఎన్నికల్లో 58 వేల మెజార్టీతో గెలిచిన సీఎం.. ముచ్చటగా మూడోసారి పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు. మరోవైపు తొలిసారిగా కామారెడ్డి బరిలోకి దిగబోతున్నారు.ఐతే సీఎం కేసీఆర్ను నిలువరించడమే లక్ష్యంగా బలమైన అభ్యర్థులను బరిలో దింపే అన్వేషణలో పడ్డాయి కాంగ్రెస్, బీజేపీలు. ఈ సారి రెండు చోట్ల అసెంబ్లీకి పోటీచేస్తున్న సీఎం కేసీఆర్ పై పశ్చిమ బెంగాల్ ఫార్ములా ప్రయోగించాలని బీజేపీ స్కెచ్ వేస్తోంది. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీపై సుదేంధు అధికారిని పోటీకి పెట్టిన బీజేపీ.. మమతకు షాక్ ఇచ్చింది. ఇక్కడ అదే ఫార్ములా ప్రకారం గజ్వేల్ లో సీఎం కేసీఆర్ పై బీజేపీ ముఖ్యనేత ఈటలను, కామారెడ్డిలో మరో నేత విజయశాంతిని పోటీకి పెడితే ఎలా ఉంటుందనే చర్చ పార్టీలో జోరుగా సాగుతోంది. ఈటల సైతం దీనిపై హుజూరాబాద్ లో క్లారిటీ ఇచ్చేశారు. హుజూరాబాద్ తో పాటు గజ్వేలులోనూ పోటీ చేయబోతున్నట్లు సంకేతాలిచ్చేశారు.

ఇక కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని మరోసారి బరిలో దింపేందుకు సిద్ధం అవుతోంది. ఇక సీఎం కేసీఆర్ పోటీ చేసే రెండో నియోజకవర్గం కామారెడ్డిలో కాంగ్రెస్ కు మైనార్టీ లీడర్ షబ్బీర్ అలీ రూపంలో బిగ్ హ్యాండ్ ఉండనే ఉంది. దీంతో సీఎం కేసీఆర్ కు గజ్వేల్ లో బీజేపీ నుంచి.. కామారెడ్డిలో కాంగ్రెస్ నుంచి గట్టిపోటీ ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు పరిశీలకులు. ప్రత్యర్థుల ప్లాన్స్ అలా ఉంటే ఈసారి గత ఎన్నికల్లో సాధించిన మెజార్టీకన్నా సీఎం కేసీఆర్ కు ఎక్కువ మెజార్టీ వస్తుందంటున్నాయి బీఆర్ఎస్ వర్గాలు. ఇక ప్రతిపక్షాలకు ఛాలెంజ్ విసురుతున్న నియోజకవర్గాల్లో సిరిసిల్ల ఒకటి.. మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గం బీఆర్ఎస్ కంచుకోటగా స్థిరపడిపోయింది. కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గం నుంచి 2009లో తొలిసారిగా పోటీచేసి గెలుపొందారు. ఆ ఎన్నికల్లో హోరాహోరీగా జరిగిన పోటీలో కేటీఆర్ కేవలం 171 ఓట్ల తేడాతోనే విజయం సాధించారు. కానీ ఆ తర్వాత తిరుగు లేకుండా పోయింది. తన పని తీరుతోనే తానేంటో నిరూపించుకున్న కేటీఆర్.. ఏడాది తిరక్కుండానే 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో ఏకంగా 68 వేల పైచిలుకు మెజార్టీతో రెండోసారి గెలుపొందారు. ఇక 2014లో తెలంగాణా ఏర్పాటు తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో 53 వేల మెజార్టీ.. 2018లో ఏకంగా 89 వేల మెజార్టీతో వరుసగా గెలుపొందారు. ఇక ఈ ఎన్నికల్లోనూ సిరిసిల్ల నుంచే పోటీచేస్తున్న కేటీఆర్.. లక్ష ఓట్ల మెజార్టీ టార్గెట్గా ప్రణాళికలు రచిస్తున్నారు. కేటీఆర్‌కు ప్రత్యర్థిగా కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి మరోసారి పోటీకి రెడీ అవుతున్నారు. ఇక ఇక్కడ కూడా బీజేపీ బలమైన అభ్యర్థి కోసం వెతుకుతోంది. అవసరమైతే బీజేపీ ఎంపీ బండి సంజయ్ నే బరిలోకి దింపితే ఎలా ఉంటుందనే చర్చ కూడా పార్టీలో జోరుగా సాగుతోంది.

గజ్వేల్, సిరిసిల్ల ఒక ఎత్తైతే.. ఆ రెండింటికీ మించి విపక్షాలకు కొరకరాని కొయ్యిగా మారిన మరో నియోజకవర్గం సిద్దిపేట.. సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గమైన సిద్దిపేట నుంచి మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. చిన్నవయసులోనే డబుల్ హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించిన హరీశ్‌రావు. గత ఎన్నికల్లో రికార్డు మెజార్టీతో తన రికార్డును తానే బద్దలు కొట్టుకున్నారు. 2004లో తొలిసారి పోటీ చేసినప్పుడు 24 వేల ఆధిక్యంతో గెలిచి అసెంబ్లీలోకి అడుగుపెట్టిన హరీశ్ రావు.. ఆ తర్వాత ఇక వెనక్కి తిరిగి చూడలేదు. ప్రతీసారి తన మెజార్టీని తానే అధిగమిస్తూ.. విపక్షాల డిపాజిట్లను గల్లంతు చేస్తూ ముందుకు సాగుతున్నారు. గత ఎన్నికల్లో ఏకంగా లక్ష 18 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందడం హరీశ్‌కే సాధ్యమైంది. ఈ రికార్డును ఇప్పట్లో మరొకరు అధిగమించడం కూడా సాధ్యమయ్యేలా కన్పించడం లేదు. ఈ నియోజకవర్గంలో హరీశ్‌రావును ఓడించడం కన్నా.. ఆయన మెజార్టీని తగ్గించడం ఎలా అన్నదే ప్రత్యర్థి పార్టీలకు పెద్ద సమస్యగా మారింది. హరీశ్‌పై దీటైన అభ్యర్థిని నిలిపి మెజార్టీని లక్ష దాటకుండా చూసుకోవడమే విపక్షాలకు సవాల్‌గా మారుతోంది. ఇందుకోసం బీజేపీ సరికొత్తప్లాన్ రెడీ చేస్తోంది. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావును సిద్దిపేట బరిలో దింపడంపై చర్చ చేస్తోంది. రఘునందన్ సైతం సిద్దిపేటలో అయినా.. గజ్వేల్‌లో అయినా పోటీకి సై అంటూ ఎప్పటినుంచో సంకేతాలిస్తూ వస్తున్నారు

## నాగం.. ఆగం

అనిపించింది నాగర్ కర్నూల్ నియోజకవర్గం పేరు. అందులో నాగం జనార్దన్ రెడ్డి పేరుకు బదులుగా రాజేష్ రెడ్డి అనే పేరు కనిపించగానే ఒక్కసారిగా ఆయన వర్గీయుల్లో ఆందోళన నెలకొంది. ఈ సందర్భంగా వారు ఒకప్పటి సంఘటనలను గుర్తు తెచ్చుకోవడం ప్రారంభించారు. నాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేవేందర్ గౌడ్, నాగం జనార్దన్ రెడ్డి చక్రం తిప్పేవారు. ఇప్పుడు రాజకీయ జీవితం వారిది ముగింపుకు వచ్చినట్టు కనిపిస్తోంది. దేవేందర్ గౌడ్ ఇంటిపట్టున ఉంటుండగా.. నాగం జనార్దన్ రెడ్డి పరిస్థితి మాత్రం జాతరలో తప్పిపోయిన పిల్లాడిలా మారిపోయింది. నాగం జనార్దన్ రెడ్డి టిడిపిలో ఒక వెలుగు వెలుగుతున్న సందర్భంలో రేవంత్ రెడ్డి అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితిలో ఒక సాధారణ కార్యకర్త. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలోకి వచ్చారు. అప్పటికి నాగం జనార్దన్ రెడ్డి టిడిపిలో నెంబర్ _2 గా ఉన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతం అవుతున్న నేపథ్యంలో నాగం జనార్దన్ రెడ్డి తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. తెలంగాణ వ్యక్తిగా, తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తూ, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా నాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పై ధ్వజమెత్తారు. అప్పటికి తెలుగుదేశం పార్టీలో తన స్థానానికి ఢోకా లేదు అనుకున్నారు. కోదండ రామ్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ జేఏసీ ఏర్పాటు అయిన తర్వాత.. ఒకరోజు నాగం.. తెలంగాణ రెడ్డి నాయకుడిగా కోదండరాం ఎదిగిపోతున్నారని కంగారు పడ్డారు. తెలంగాణ ఉద్యమం చివరి దశకు చేరుకున్న సమయంలో సభలో చంద్రబాబును వ్యతిరేకించినట్లు మాట్లాడి.. సంచలనం రేకెత్తించారు. సభలో విడిగా కూర్చొని.. ఆ తర్వాత వెళ్లి బాబు పక్కన కూర్చోగానే.. జిల్లాకు చెందిన మరో నేత.. తిరుగుబాటు చేస్తున్న వారు అలానే విడిగా ఉండాల్సింది, బాబు పక్కన కూర్చోగానే నాగం పని అయిపోయింది, అది ఆయనకు అర్థం కావడం లేదని పేర్కొన్నారు.టిడిపిలో నాగం జనార్దన్ రెడ్డి ఒక వెలుగు వెలుగుతున్నప్పుడు కేసీఆర్ ఎక్కడో ఉన్నారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు చేసిన తర్వాత.. తెలంగాణ ఉద్యమాన్ని తన కను సన్నల్లో ఉంచుకున్న తర్వాత ఆయన నాయకత్వంలో ఎలా పని చేయాలో తెలియక నాగం జనార్దన్ రెడ్డి అటువైపు వెళ్ళలేదు. మరో వైపు నాగం సామాజిక వర్గానికి చెందిన కోదండరాం తెలంగాణ ఉద్యమ సంస్థను ఏర్పాటు చేశారు. ఎందుకైనా మంచిదని అందులోకి వెళ్లారు. ఆ తర్వాత అక్కడి నుంచి బిజెపికి, బిజెపి లోనుంచి కాంగ్రెస్లోకి నాగం జనార్దన్ రెడ్డి వెళ్లిపోయారు. టిడిపి నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడయ్యారు. తను ఒక వెలుగు వెలుగుతున్నప్పుడు తెలంగాణ రాష్ట్ర సమితిలో ఒక సాధారణ కార్యకర్త అయిన రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు అయినప్పటికీ.. తన టికెట్ మీద నాగం జనార్దన్ రెడ్డి అలాగే ఆశలు పెట్టుకున్నారు. అప్పట్లో కెసిఆర్ కింద పని చేయడానికి ఒప్పుకోని నాగం జనార్దన్ రెడ్డి.. రేవంత్ రెడ్డి కింద పనిచేసేందుకు మాత్రం ఎటువంటి ఇబ్బందీ పడలేదు.. రేవంత్ రెడ్డి టికెట్లు ఇచ్చే స్థానంలో ఉండగా.. నాగం జనార్దన్ రెడ్డి టికెట్ ఆశించే స్థానంలోనే ఉన్నారు. అయిప్పటికీ ఆయనకు టికెట్ దక్కలేదు. అందుకే అంటారు ఓడలు బండ్లవుతాయి. బండ్లు ఓడలవుతాయి. మరీ ముఖ్యంగా ఇది రాజకీయాల్లో ఇవి రిపీట్ అవుతూనే ఉంటుంది

# పోటీ ఉన్న స్థానాలపై కాంగ్రెస్ బ్లాంక్



**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 16 :**

టీకాంగ్రెస్ ఎన్నికల అభ్యర్థుల తొలి విడత జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాలకు గానూ తొలి విడతలో 55 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఆదివారం ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తొలి విడత జాబితాను విడుదల చేశారు. అయితే టికెట్ పోటీ ఉన్న స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించకపోవడం గమనార్హం. కరీంనగర్ జిల్లాలో టికెట్ పోటీ ఉన్న స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేదు.సిరిసిల్లలో కేటీఆర్ కు ప్రత్యర్థిగా అభ్యర్థిని అధిష్టానం ప్రకటించలేదు. 2009 నుంచి కేటీఆర్ కు ప్రత్యర్థిగా కాంగ్రెస్ నుంచి కె.కె మహేందర్ రెడ్డి పోటీ చేస్తున్నారు. అయితే, ఈసారి సిరిసిల్ల కాంగ్రెస్ అభ్యర్థి మారుతాడా? లేదా మరోసారి మహేందర్ రెడ్డినే ప్రకటిస్తారా? అనేది ఆసక్తిగా మారింది. ఇక హుస్నాబాద్ లో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మధ్య టికెట్ ఫైట్ నెలకొంది.గత ఎన్నికల్లో కరీంనగర్ నుంచి పోటీ చేసిన పొన్నం ప్రభాకర్... ఈ ఎన్నికల్లో హుస్నాబాద్ నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. హుజురాబాద్ టికెట్ కు సైతం పోటీ నెలకొంది. ఇక్కడ బలమూరి వెంకట్ తో పాటుగా ఇటీవల కాంగ్రెస్ లో చేరిన ప్రణవ్ బాబు టికెట్ రేసులో ఉన్నారు. కోరుట్ల, చొప్పదండి, కరీంనగర్ అసెంబ్లీ సెగ్మెంట్లకు అభ్యర్థులు ఎవరనేది ఉత్కంఠగా మారింది.కాగా, 55 మందితో విడుదల చేసిన తొలి జాబితాలో 12 మంది ఎస్సీ, ఇద్దరు ఎస్టీ అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన నియోజకవర్గాల అభ్యర్థుల జాబితాలను అక్టోబర్ 25వ తోదీ లోపు ప్రకటించేందకు కసరత్తు చేస్తోంది. తెలంగాణలో నవంబర్ 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరుగన్నాయి.

**మండిపడుతున్న రాగిరెడ్డి**

కాంగ్రెస్, రేవంత్ రెడ్డిపై రాగిడి లక్ష్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా తన ఉసురు తగులుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు న్యాయం జరగదని విమర్శించారు. 119 నియోజకవర్గాల్లో కూడా కాంగ్రెస్ కు ఇలాంటి పరిస్థితే ఉందని తెలిపారు.ముప్పై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేశానని రాగిడి లక్ష్మారెడ్డి తెలిపారు. పొత్తులో భాగంగా గతంలో తన సీటు పోయినా పని చేశానని పేర్కొన్నారు. ఉప్పల్ లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందన్న సమయంలో ఇక్కడ పార్టీకి జీవం పోశానని చెప్పారు.అంతేకాకుండా రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఓడిపోతే ఇక్కడికి ఆహ్వానించి మల్కాజ్ గిరి ఎంపీగా గెలిపించుకున్నామని తెలిపారు. ఇప్పుడు తమను మర్చిపోయారని వెల్లడించారు. రేవంత్ రెడ్డి తనకు వత్తాసు పలికే వారికే టికెట్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు.

# పల్లె నిద్రలో తోటకూర వజ్రేష్ యాదవ్

**జయభేరి, శామిర్ పేట్ ,అక్టోబర్16:**

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎండగట్టడానికి కాంగ్రెస్ పార్టీలో నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ శామిర్ పేట్ మండలంలోని తుర్కపల్లి గ్రామంలో సోమవారం పల్లె నిద్ర కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సీ బస్తీలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మభ్యపెటి, ఓట్ల రాజకీయం చేశారు తప్ప ఒక్కో రోజు కూడా గ్రామాల్లో పర్యటించి సమస్యలను గుర్తించింది లేదన్నారు. ప్రతి





సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను ధనికులుగా చేశారని మంత్రి మల్లారెడ్డి భజన చేస్తూ కాలం వెళ్లబుచ్చుతూ కాలయాపన చేసారని తన రాజకీయ పలుకుబడితో భూములను కబ్జా చేసారని ఆరోపించారు. మంత్రి మల్లారెడ్డి కాంగ్రెస్ తరపు నుండి తనకు ధీటుగా పోటీ చేసే వారే లేరని చెప్పడం సిగ్గుచేటు అని మేడ్చల్ నియోజకవర్గం నుంచి తనకు పోటీగా బరిలోకి దిగానని గెలుపు తనదేనని సవాలు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అర్హులకు కాకుండా పార్టీ వారికి గులాబీ కండువా కప్పుకున్న వారికి కేటాయించడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. ఇంకా పదిహేను రోజులు ప్రతి రోజు గ్రామాల్లో పర్యటించి గ్రామంలోని సమస్యలు తెలుసుకొని కాంగ్రెస్ అధికారంలో కి రాగానే ముందుగా గ్రామస్తుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం దళితుల ఇంట్లో భోజనం చేసి వారి ఇంట్లో నిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఈ నెల 18న మేడ్చల్ లో జరగబోయే ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమంలో ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ పాల్గొనబోతున్న సందర్భంగా సభా స్థలంలో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఇతర నాయకులు కలిసి పరిశీలించడం జరిగింది.

**జయభేరి, మేడిపల్లి**



## తిరుమల కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను ప్రారంభించిన చిన్నజీయర్

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను చిన్నజీయర్ స్వామి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, సినీ నటుడు సుమన్ కలిసి ప్రారంభించి.. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తూముకుంట్ల ప్రసన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డి, మద్ది యుగేందర్ రెడ్డి, కొడే పోచయ్య, నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## టికెట్ విషయం లో అందోళన లేదు

**జయభేరి, హైదరాబాద్**

తెలంగాణ బిల్లు సమయంలో కాంగ్రెస్ ఎంపీ ల పాత్ర అత్యంత కీలకం. మా రాజకీయ భవిష్యత్ గురించి మేము ఆలోచించలేదు.. రాష్ట్రం ఏర్పడితే చాలు అనుకున్నామని టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కి అన్నారు. కానీ ప్రవల్లిక లాంటి వారు ఆత్మహత్యలకు పాల్పడుతుంటె మాకు భాధేస్తుంది. సూసైడ్ నోట్ లో ప్రేమ వ్యవహారం లేదు. కేటీఆర్ విర్రవీగి మాట్లాడుతున్నారు. ప్రవల్లిక ఆత్మహత్య గురించి కవిత ఎందుకు మాట్లాడం లేదు. ఒక ఆడబిడ్డ పై అబండాలు వేసారు. బీఆర్ఎస్ ఆదేశాలతో డీసీపీ ఆడబిడ్డ పై అభాండాలు వేసారు. మ్యానిఫెస్టో తో కేసీఆర్ మరోసారి చెవి లో పువ్వులు పెట్టారు. 2014,18 లో ఇచ్చిన హామీలే నెరవేర్చలేదు.. ఇప్పుడు కొత్త హామీలు ఇవ్వడం మరోసారి మోసం చేయడమే. కాంగ్రెస్ గ్యారంటీ లతో కేసీఆర్ కు వణుకు వచ్చింది. మా గ్యారెంటీ స్కీం లకు డబ్బులు ఎలా అని ప్రశ్నించిన కేటీఆర్.. ఇప్పుడు మీ బడ్జెట్ గురించి ఎందుకు చెప్పడం లేదని అన్నారు.

రాహుల్, ప్రియాంక గాంధీ ల బస్సు యాత్ర సక్సెస్ పై చర్చించాం. టిక్కెట్ ల విషయం లో మాకు ఎలాంటి ఆందోళన లేదు. కేటీఆర్ సంస్కార హీనుడు.కొన్ని సార్లు ఆశించిన వారికి టిక్కెట్ లు రాకపోవచ్చు. పార్టీ గెలుపు కోసం పనిచేయాలి. ఫస్ట్ లీస్ట్ ,సెకండ్ లీస్ట్ అనేది ఉండదు. ఏ లీస్ట్ వచ్చినా.. అభ్యర్దే నని అన్నారు.

## బ్యాంకు నగదు సీజ్

**జయభేరి, కొమురంభీం ఆసిఫాబాద్**

కాగజ్నగర్ రూరల్ పోలీసు స్టేషను పరిధిలోని చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలలో సరైన పత్రాలు లేని 99 లక్షల నగదును కాగజ్నగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు కు చెందిన నగదును, కాగజ్నగర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు నుండి రెబ్బెన తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ కు నగదును సిబ్బంది తీసుకెళ్తున్నారు. సదరు డబ్బులను ఆన్ లైన్ అప్లోడు చేయలేదని పట్టుకున్నారు. పత్రాలు ఉన్నప్పటికీ సుందా అనే ఆప్ లో అప్ లోడ్ లేకపోవడంతో సదరు నగదును స్వాధీనం చేసుకున్నారు.

# రూ.4.92 కోట్ల పైచిలుకు నగదు సీజ్

### బంగారం, డైమండ్, ఆభరణాలు రూ.3 కోట్ల పైచిలుకు సీజ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

**జయభేరి, శామిర్ పేట్, అక్టోబర్16:**

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా నగదు, మద్యం తరలింపుపై నిరంతరం పోలీసులు, ఎన్నికల అధికారులు ప్రత్యేకంగా నిఘా కొనసాగుతుందని.. ఈ విషయంలో పోలీసులు, ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... జిల్లా పరిధిలో ఎన్నికల విధి నిర్వహణలో పోలీసులు, ఎన్నికల అధికారులు నిరంతరం పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజూ పలు చోట్ల చెక్పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నట్లు కలెక్టర్ గౌతమ్ వివరించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల



తనిఖీల్లో భాగంగా రూ. 4,92,85,390 నగదు, రూ.3,04,66, 728 విలువైన బంగారు, డైమండ్ ఇతర ఆభరణాలతో పాటు ఎక్సైజ్ శాఖ వారు 7,049 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని 179 కేసు నమోదు చేసి 136 మందిని అరెస్టు చేసినట్లు కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లరాదని ఒకవేళ తీసుకువెలితే సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని లేని పక్షంలో నగదును సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తరలించరాదని ఈ విషయంలో అధికారులకు సహకరించాలని కలెక్టర్ గౌతమ్ విజ్ఞప్తి చేశారు.

# మల్లారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

**జయభేరి, శామిర్ పేట్, అక్టోబర్16 :**

మేడ్చల్ ఎమ్మెల్యేగా మల్లారెడ్డి గెలుపు ఖాయమని శామిర్ పేట్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విలాసాగరం సుదర్శన్ ధీమా వ్యక్తం చేశారు, సోమవారం మల్లారెడ్డికి బీఫాం అందజేయడంతో శామిర్ పేట్ కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతాడని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు నవీన్ ముదిరాజ్,. ఉమర్,ఇర్ఫాన్, బిఆర్ఎస్ నాయకులు చాంద్ పాషా,



నరసింహారెడ్డి, కృష్ణ, విష్ణు, బాబు కుమార్, చందర్, మధు తదితరులు పాల్గొన్నారు..

# మెడిసిటీ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

**జయభేరి, శామిర్ పేట్, అక్టోబర్16:**

అలియాబాద్, మండలం శామీర్ పేట నందు సోమవారం గ్రామ సర్పంచ్ గురక కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడము జరిగినది. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భసంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో గ్రామ వార్డ్ మెంబర్స్, ప్రజలు పాల్గొనడము జరిగింది. ఈ వైద్య శిబిరంలో 180



మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది, ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 70 మందిని రిపర్ రాయడం జరిగింది. వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిభిర కార్యక్రమంలో డాక్టర్లు మనిష్, రవితేజ, రవిబాబు, విజ్ఞ, క్రిణ సంగిత, అలెక్య, క్యామార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, సత్యనాయన, సుజాత పాల్గొనడం జరిగింది.



## స్కూల్ టాపర్ రితేష్ ను సన్మానించిన అఫ్జల్ ఖాన్

**జయభేరి, శామిర్ పేట్, అక్టోబర్16:**

ఒక శామీర్ పేట లో కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి బిఆర్ఎస్ జిల్లా నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ స్కూల్ టాపర్ గా వచ్చిన రితేష్ ను సన్మానించి మెమోంటో బహుకరించారు. యాంజాల్ కు చెందిన రితేష్ కొంపల్లిలో ని ఇంటర్నేషనల్ గీతాంజలి పాటశాలలో 7 వ తరగతి విద్యార్థి. స్కూల్ టాపర్ గా వచ్చిన విషయం తెలుసుకుని అఫ్జల్ ఖాన్ రితేష్ ను అఫ్జల్ ఖాన్ నివాసం వద్ద శాలువా కప్పి సన్మానించి, మెమోంటో ను బహుకరించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు విద్యా ధనం ఎంతో అమూల్యమైనదని, దీనిని ఎంత పంచితే అంత విజ్ఞానం వస్తుందని , స్కూల్ టాపర్ గా 99.5 మార్కులు సాధించిన రితేష్ ను అఫ్జల్ ఖాన్ అభినందించారు. చదువులో మరింతగా రానించి దేశ ప్రగతి కోసం పని చేయాలని రితేష్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, నాయకులు పి నర్సింహా రెడ్డి, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్ , మహేష్, సంతోష్,రాజు తదితరులు పాల్గొన్నారు .



ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**జయభేరి, మూడుచింతలపల్లి, అక్టోబర్ 10 :-**

మూడుచింతలపల్లి మండలంలోని గ్రామాలలో సోమవారం, ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు పాలాభిషెకం చేశారు. ఈ సందర్భంగా జగన్ గూడ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మానిఫెస్టోలో ప్రజా రైతులకు అధిక ప్రధాన్యత ఇచ్చినందుకు ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతూ హారం వృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మురళి గౌడ్, అనిల్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అమెరికాలో అంబెద్కర్ విగ్రహావిష్కరణ

**జయభేరి, న్యూఢిల్లీ**

భారత రాజ్యాంగ రూపశిల్పి బీఆర్ అంబేద్కర్ అత్యంత ఎత్తయిన విగ్రహాన్ని అమెరికా రాజధాని వాషింగ్టన్ శివారులోని మేరీల్యాండ్‌లో ఆవిష్కరించారు. అంబేద్కర్ వర్ధంతి రోజైన ఈ నెల 14వ తేదీన అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ ప్రెసిడెంట్ రామ్ కుమార్ 19 అడుగుల ఎత్తైన ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీగా పిలుచుకునే ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి 500 మందికి పైగా భారతీయ అమెరికన్లతోపాటు, భారత్, తదితర దేశాల నుంచి కూడా తరలివచ్చారు.అగ్రరాజ్యంలో అంభేద్కర్ విగ్రహం ఏర్పాటుపై అన్నమయ్య జిల్లాలో సంబరాలు జరిపారు.

# శ్రీ విఘ్నేశ్వర కార్ స్పా

### ప్రారంభించిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి ప్రగతి నగర్ కాలనీలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ విఘ్నేశ్వర కార్ స్పా "ను మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ కొడే పోచయ్య, నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మోతె మహేందర్ రెడ్డి, అంజిరెడ్డి లకు మేయర్, కార్పొరేటర్లు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.







## ఆర్టీ సి బస్సును ఢీ కొట్టిన కాంక్రెట్ లారీ

**జయభేరి, శామిర్ పేట్, అక్టోబర్ 16:**

ప్రయాణికులు సుమారు 10 మందికి గాయాలు. జేబీ ఎస్ డిపో నుంచి సిద్దిపేట వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ నర్సింహా రెడ్డి తో పాటు సుమారు 10 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్న.జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ రహదారి పై ఎదురుగా వస్తున్న కాంక్రెట్ లారీ డివైడర్ ను ఢీ కొని ఎదురు రోడ్డులో వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో డ్రైవర్ నర్సింహా రెడ్డి తో 10 మంది ప్రయాణికులకు గాయాలు తగలగా సంఘటన గమనించిన పోలీసులు చికిత్స నిమిత్తం గాయాలపాలైన వారిని ఆస్పత్రికి తరలించారు.

ప్రభాత జయభేరి jayabheridaily.com



# కబ్జాకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ 63/36 లో పాశం మల్లేష్, బయ్యన్నగూడలో నివాసం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేసి బోడుప్పల్లో గ్రామపంచాయతీలో మామయ్య సఫాయి వర్కర్ గా పనిచేసేవాడు అప్పుటి గ్రామ సర్పంచ్ తోటకూర సాలయ్య గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలము ను 300 గజాలు స్థలము... ప్లాట్ నెంబర్ 03 సర్వేనెంబర్ 63/ 36, గుడిసె వేసుకోమని ఇచ్చినారు,అట్టి స్థలాన్ని మా మామయ్య,మా కుమారుడు పాశం సంతోష్ కుమార్ కు తాత,మనవడికి గిఫ్ట్ గా 2017 సంవత్సరంలో ఇచ్చాడు. ఈ ప్లాటు మల్లాపూర్ మెయిన్ రోడ్డుకు ఉన్నదున ,దీనిపై కన్నువేసిన సాయిని అమృతం,మహాలింగం వీరిద్దరూ నాపై దుష్ప్రచారం చేస్తూ దౌర్జన్యానికి దిగుతున్నారు.వారి పైన పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చినాము ఈ విషయంలో నాకు తగిన న్యాయం జరగాలని కబ్జాకు యత్నిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని పాశం మల్లేష్ డిమాండ్ చేశారు.మేడిపల్లి మండల తహసిల్దార్ కి ఫిర్యాదు చేసినాము, ప్రభుత్వ భూమి కావున అప్పటి బోడుప్పల్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఇచ్చిన భూమిని మాకు చెందాలని జీవో నెంబర్ 84,క్రింద అక్టోబర్ 04,2023 న అప్లికేషన్ పెట్టుకున్నాను,మా పై దుష్ప్రచారం చేసి దౌర్జన్యం చేస్తున్నారు వారిని కఠినంగా శిక్షించాలని తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.




# బిఎల్ఆర్ విజయం కొరకు కృషి చేస్తాం

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని నాచారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చిలుక నగర్ సెంట్రింగ్ యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా శాలువతో సత్కరించి కలవడం జరిగింది. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ మాస నేతృత్వంలో చిలుక నగర్ డివిజన్ సెంట్రింగ్ సంఘ సభ్యులు బండారి లక్ష్మారెడ్డి విజయం కొరకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఐలయ్య, ప్రెసిడెంట్ పైడిపాల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కృష్ణ, క్యాషియర్ జగదీష్, వైస్ ప్రెసిడెంట్ రాజు, అవినాష్ యాదవ్, జనార్ధన్, మధు, సురేష్, సిహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# 'ఆధార్' తరహాలో దేశంలోని ప్రతి విద్యార్థికి ప్రత్యేక గుర్తింపు

## క్యూఆర్ కోడ్ మాదిరిగా అపార్.. కేంద్ర ప్రభుత్వం కసరత్తు

**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబర్ 16 :**

'ఆధార్' తరహాలో దేశంలోని ప్రతి విద్యార్థికి ప్రత్యేక గుర్తింపు కార్డు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. 'వన్ నేషన్‌వన్ స్టూడెంట్ కార్డు' తెచ్చే యోచనలో కేంద్ర విద్యా శాఖ ఉన్నది. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఇచ్చే ఈ గుర్తింపు నంబర్‌ను ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(ఏపీఏఏఆర్‌అపార్)గా పిలువనున్నారు. అపార్ ఐడీ కార్డులు ఇచ్చే ప్రక్రియను ప్రారంభించాలని అన్ని రాష్ట్రాలు, యూటీలను కేంద్ర విద్యా శాఖ తాజాగా ఆదేశించింది.

**అపార్ ఐడీ అంటే ఏమిటీ?**

అపార్ నంబర్‌ను విద్యార్థి జీవితకాల ఐడీగా పరిగణిస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు అపార్ ఐడీ ఇవ్వనున్నారు. దీనిలో విద్యార్థి అకడమిక్ జర్నీ, చరిత్ర( విద్యా ప్రయాణం), విజయాలు నిక్షిప్తం అవుతాయని, అవసరమైన సమయంలో ట్రాక్ చేయొచ్చని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

**క్యూఆర్ కోడ్ మాదిరిగా అపార్**

విద్యార్థులకు కొత్త అపార్ గుర్తింపు కార్డుల జారీకి సంబంధించి తల్లిదండ్రులతో మాట్లాడాలని, అందుకు వారి సమ్మతి తీసుకోవాలని కేంద్రం అన్ని పాఠశాలలను కోరింది. అపార్ ఐడీ ప్రాముఖ్యతను వివరించేందుకు అక్టోబర్ 1618 మధ్య తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించాలని సూచిం చింది. విద్యార్థికి అపార్ ఐడీ జారీకి సమ్మతి తెలిపిన తల్లిదండ్రులు.. ఏ సమయంలోనైనా దాన్ని ఉపసంహరించుకోవచ్చు.విద్యార్థుల డాటా రహస్యంగా ఉంటుందని, ప్రభుత్వ ఏజెన్సీలతో మాత్రమే పంచుకోవడం జరుగుతుందని ప్రభుత్వం పేర్కొన్నట్టు తెలిపింది. 'వన్ నేషన్‌వన్ స్టూడెంట్ ఐడీ' స్కీమ్‌పై ఏఐసీటీఈ చైర్మన్ టీజీ సీతారామన్ మాట్లాడుతూ ఆపార్, నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ దేశంలోని విద్యార్థులకు క్యూఆర్ కోడ్ మాదిరిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థి నేర్చుకొన్న ప్రతి నైపుణ్యం, సాధించిన విజయం అందులో జమ అవుతుందని అన్నారు.

# ఉప్పల్ గడ్డపై గులాబీ జెండా

## ఉప్పల్ ఎన్నికల ఇన్చార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ధీమా

**జయభేరి, ఉప్పల్ :**



బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కూ తోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి చేపట్టిన సేవా కార్యక్రమాలు, ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఈసీఎల్ లోని పరివార్ హోటల్లో ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ , తెలంగాణ రాష్ట్ర విద్య, సంక్షేమ సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టినట్టు తెలిపారు. పేదలు అన్ని వర్గాల సంక్షేమం కోసం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, దళిత బంధు, రైతు బీమా వంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. గత 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో చేయని అభివృద్ధి.. గత తొమ్మిది సంవత్సరాల్లో రెట్టింపు అభివృద్ధి జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితో.. భావితరాలకు బంగారు బాట వేసే దిశగా ప్రయత్నం చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధిస్తుందని, అలాగే ఉప్పల్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషితో లక్ష్మారెడ్డి గెలుపు దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి, కడప గడపకు తీసుకెళ్లి కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం చేయాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే.. కుటుంబానికి పెద్ద దిక్కుగా అందరికీ అందుబాటులో ఉండి కష్టనష్టాల్లో తోడుంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, నియోజకవర్గ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ బాధ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బండారి గడపగడప ఎన్నికల ప్రచారం

**జయభేరి, ఉప్పల్ :**



బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తొలి రోజు ఎన్నికల ప్రచారం నాచారం 6డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ఆధ్వర్యంలో రాఘవేంద్ర నగర్ లో ఉదయం 7 గంటలకు సాయిబాబా గుడిలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం గడపగడప కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నBRS ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డికి రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పోచమ్మటెంపుల్ పేస్టు 2 సభ్యులు కాలనీవాసులు ఘన స్వాగతం పలుకుతూ లక్ష్మారెడ్డికి మద్దతుతెలుపుతూ ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని టిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి కాలనీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు వేముల మారయ్య మీసాల యాదగిరి, సీనియర్ నాయకులు బీసీ సెల్ ప్రెసిడెంట్ విట్టల్ యాదవ్, యాదగిరి ఆధ్వర్యంలో తీర్మాన పత్రాన్ని ఎమ్మెల్యే అభ్యర్థన లక్ష్మారెడ్డికి అందివ్వడం జరిగింది. నా గెలుపుకు మద్దతు ఇచ్చిన మీకు అభినందనలు లక్ష్మణ్ రెడ్డి.. రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మీ కాలనీ సమస్యలు ఏమి ఉన్న పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజబాబు, పెంటయ్య, అశోక్, పాండు నాయక్, మరియమ్మ, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.



# సెలూన్ యజమాని హత్య

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 16:**

హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో దారుణం చోటుచేసుకుంది. ఓ సెలూన్ యజమాని దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని దుండగులు హత్య చేసి సెలూన్‌లోనే శవాన్ని పడేసి వెళ్లారు. ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు సెలూన్ తెరిచి చూడగా శవమై కనిపించాడు. సెలూన్ యజమాని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ఆరంభించారు.పోలీసుల వివరాల ప్రకారం... 'హర్ష లుక్స్' సెలూన్ యజమాని అశోక్ కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపారాయుడు నగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఆదివారం గుర్తుతెలియని దుండగులు సెలూన్ లోపలి వచ్చి అశోక్‌ను హత్య చేశారు. ఆపై సెలూన్‌లోని సీసీ కెమెరాలను ధ్వంసం చేసి.. షట్టర్ మూసేసి పరారయ్యారు. అశోక్ ఇంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతడి మొబైల్‌కు కాల్ చేసినా లిఫ్ట్ చేయలేదు. సెల్‌ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి సెలూన్ దగ్గరికి వచ్చిన కుటుంబ సభ్యులు షట్టర్ పైకి లేపడంతో అశోక్ చనిపోయి ఉన్నాడు. అశోక్ భార్య పోలీసులకు సమాచారం ఇవ్వగా.. కూకట్‌పల్లి పోలీసులు, క్లూస్ టీమ్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

# ఆరు గ్యారంటీలతో ప్రజల్లో వస్తున్న ఆదరణ అద్భుతం

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ కు ప్రజల నీరాజనం

**జయభేరి, మేడిపల్లి :**



అరో రోజుకు చేరిన గడప గడపకు పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు అమలు చేస్తామని ప్రకటించి ఆరు గ్యారంటీలతో ప్రజల నుండి అద్భుతమైన ఆదరణ వస్తుందని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. సోమవారం నాడు బోడుప్పల్ నగర పరిధిలోని తిరుమల మెడోస్ కాలనీ, హేమ నగర్ కాలనీ, ఈదయ్య నగర్, రెడ్డీస్ కాలనీ, న్యూ హేమ నగర్ కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు చేపట్టిన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పాదయాత్రను బోడుప్పల్ నగర అధ్యక్షుడు కార్పొరేటర్ పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రెష్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలతో ప్రజల్లో మంచి ఆదరణ వచ్చిందని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి సోనియా గాంధీకి బహుమతిగా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కరదర్శి పొన్నం తరుణ్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుపల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్, తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిలు విశ్వం గుప్త, సీనియర్ నాయుకులు నర్సింగ్ గుప్త, బొమ్మక్ రమేష్, పోగుల వీర రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్‌గుప్త, తోటకూర అశోక్ యాదవ్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పుగల ప్రశాంత్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరప్ప, అమరేందర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ గౌడ్, తిరుమల మోడోస్ కాలనీ అధ్యక్షులు అమరేందర్, జనరల్ సెక్రెటరీ వెంకట్ మెదిశెట్టి గుప్త, ఉపాధ్యక్షులు ఓరుగంటి అంజనేయులు గుప్తా, ప్రేమలత, జయమ్మ, పురుషోత్తం రెడ్డి, గంగాధర్ రెడ్డి, నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కరదర్శి పొన్నం తరుణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గందే విశ్వం గుప్తా, కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్, తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, మైనారిటీ సెల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీకి ద్రోహం చేస్తున్నారు



**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 16 :**

బీజేపీ జనగాం అధ్యక్షుడి ప్రోత్సాహంతో బీజేపీ కౌన్సిలర్లు ప్రేమలతారెడ్డి, బొట్ల శ్రీనివాస్‌లు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి బీఆర్ఎస్ పార్టీ ప్రేమలత, శ్రీనివాస్ ఆరుట్ల వద్దకు పంపినట్లు పార్టీ క్యాడర్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దశమంత్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి లొంగిపోయాడనే ఆరోపణలతో కేడర్ మొత్తం గుసగుసలాడుతోంది. అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ ఎత్తకపోవడంతో బీజేపీ క్యాడర్‌కు అందుబాటులో లేని సందిగ్ధంలో జిల్లా అధ్యక్షుడు ఉన్నారు. ఇటీవలి కాలంలో ప్రధానమంత్రి మోదీ బహిరంగ సభ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమావేశానికి పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించకపోవడం, క్రమశిక్షణా రాహిత్య కార్యకలాపాలకు పాల్పడుతూ పార్టీ నిబంధనలను ఉల్లంఘిస్తూ క్యాడర్‌ను కలవరపెడుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. క్రమశిక్షణా చర్యల కోసం పార్టీ పెద్దలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## ఉప్పల్ కాంగ్రెస్ లో అందోళనలు

# రాజీనామాలు

## రేవంత్ రెడ్డి కాదు రేటేంత రెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**

ఉప్పల్ కాంగ్రెస్ లో అందోళనలు కొనసాగుతున్నాయి. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై స్థానిక నాయకులు మండిపడుతున్ఆరు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర పీసీసి సెక్రటరీ పూడూరి జితేందర్ రెడ్డితో సహా 200 నాయకులు కార్యకర్తలు రాజీనామా చేసారు. జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రేవంత్ పీసీసీకి అర్హుడు కాదు. సోనియాను, రాహుల్ ను, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిని నిందించిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. పార్టీలో పరిణామాలు చూస్తుంటే అందరూ అన్నట్లు ఈయన రేవంత్ రెడ్డి కాదు. రేటెంత రెడ్డి అనే పదానికి పూర్తి అర్హుడనిపిస్తుంది. ఉప్పల్ లో ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ ను మోస్తున్న వారిని కాదని, ఆయనకు వత్తాసు పలుకుతూ, సీఎం సీఎం అని నినాదాలు చేసిన వారికి, గుమ్మం దగ్గర కాపలా ఉన్నవారికి మాత్రమే టికెట్లు కేటాయించాడు. కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి వసూల్ రాజా. ఒక బైక్ మెకానిక్ వందల కోట్లకు ఎదగడానికి కారణం కార్పొరేటర్ గా ఉండి వసూల్ చేయడమేని అన్నారు. ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి అక్రమాలను, వివిధ పోలీస్ స్టేషన్ లలో ఉన్న పలు కేసులను కార్యకర్తలు వివరించారు. బెదిరింపులకు, రౌడీఇజానికి మారుపేరు పరమేశ్వర్ రెడ్డి అని, నువ్వు ఎలా గెలుస్తావో చూస్తామని జితేందర్ రెడ్డి, ఉప్పల్ వై.ఎస్.ఆర్, ఆర్.ఎల్.ఆర్ వర్గీయులు హెచ్చరించారు.

# ప్రవంతి తొలి తమిళ సినిమా 'కిడ' - నవంబర్ 11న రిలీజ్

ప్రముఖ నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ నిర్మించిన తొలి తమిళ సినిమా 'కిడ'. ఆర్ఏ వెంకట్ దర్శకత్వం వహించారు. పూ రాము, కాళీ వెంకట్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. జాతీయ, అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో ప్రేక్షకుల, విమర్శకుల ప్రశంసలు అందుకున్న చిత్రమిది. ఇప్పుడీ చిత్రాన్ని తెలుగులో 'దీపావళి'గా అనువదిస్తున్నారు. నవంబర్ 11న తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో 'లేడీస్ టైలర్' సినిమాతో స్రవంతి మూవీస్ సంస్థ తొలి అడుగు వేసింది.

ఈ 38 ఏళ్ళ ప్రయాణంలో 'స్రవంతి' రవికిశోర్ 38 చిత్రాలను నిర్మించారు. కంటెంట్ ఈజ్ కింగ్ అని కథను నమ్మి సినిమాలు తీస్తున్నారాయన. స్రవంతి మూవీస్ సంస్థలో 38వ సినిమా 'కిడ'. 'స్రవంతి' రవికిశోర్ నిర్మించిన తొలి తమిళ సినిమా కూడా ఇదే కావడం విశేషం. 'దీపావళి'లో ఓ తాత, మనవడు, మేక చుట్టూ కథ తిరుగుతుంది. అలాగే, అందమైన ప్రేమకథ కూడా ఉంది. భావోద్వేగాలకు పెద్దపీట వేస్తూ దర్శకుడు వెంకట్ రాసిన కథ నచ్చడంతో 'స్రవంతి' రవికిశోర్ నిర్మించడానికి ముందుకొచ్చారు. 'దిల్' రాజు ఏ విధంగా అయితే 'బలగం' తీశారో... ఆ తరహాలో మానవ సంబంధాలు, భావోద్వేగాల నేపథ్యంలో 'స్రవంతి' రవికిశోర్ నిర్మించిన సినిమా 'దీపావళి'. 'స్రవంతి' రవికిశోర్ మాట్లాడుతూ ''చెన్నై వెళ్ళినప్పుడు ఓ స్నేహితుడి ద్వారా ఐదు నిమిషాల పాటు ఈ సినిమా కథ విన్నా. వెంటనే కనెక్ట్ అయ్యాను. దర్శకుడిని కథ మొత్తం రికార్డ్ చేసి పంపమని అడిగా. కథ నచ్చడంతో ఓకే చేశా. దర్శకుడికి తొలి సినిమా అయినా బాగా తీయగలడని, కథకు న్యాయం చేస్తాడనే నమ్మకంతో అతడికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చాను. అతడు స్క్రిప్ట్ ఏదైతే రాశాడో అదే తెరపైకి తీసుకొచ్చాడు. నవంబర్ 11న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం '' అని అన్నారు.

చిత్ర దర్శకుడు ఆర్ఏ వెంకట్ మాట్లాడుతూ ''తాతయ్య, మనవడు, ఓ మేకపిల్ల... మూడు పాత్రల మధ్య భావోద్వేగాలు 'దీపావళి'లో ప్రధానాంశం. తమిళనాడులో దీపావళిని సంబరంగా జరుపుతారు. నా చిన్నతనంలో మా అమ్మమ్మ, తాతయ్య దగ్గర పెరిగాను. బాల్యంలో జరిగిన సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమా తీశా. ఆంధ్ర, తమిళనాడు సరిహద్దుల్లోని చిత్తూరు జిల్లాలో ఓ గ్రామంలో కథ జరుగుతుంది. అన్ని భాషల ప్రేక్షకులకు ఎమోషన్స్ కనెక్ట్ అవుతాయి. 'స్రవంతి' రవికిశోర్ గారు లాంటి నిర్మాత లభించడం నా అదృష్టం. నాకు ఆయన పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. నాకు ఏం కావాలో అది సమకూర్చారు. ఆయనకు చాలా థాంక్స్'' అని అన్నారు. ఈ చిత్రానికి దాదాపుగా అందరూ కొత్తవాళ్ళు పని చేశారు. దర్శకుడితో పాటు సంగీత దర్శకుడు, ఛాయాగ్రాహకుడు... ఇలా చాలా మందికి తొలి చిత్రమిది.





# రాశి ఖన్నా.. తెలుసు కదా

వరుస హిట్స్‌తో దూసుకుపోతున్న స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ ఈరోజు తన కొత్త సినిమాని అనౌన్స్ చేశారు. దర్శక, నిర్మాతలకు ఇది చాలా ప్రత్యేకమైన సినిమా కానుంది. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ చిత్రంతో దర్శకురాలిగా అరంగేట్రం చేస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి ఇది 30వ చిత్రం కానుంది. భారీ బడ్జెట్ తో టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈ చిత్రానికి 'తెలుసు కదా' అని పేరు పెట్టారు. ఈ చిత్రం పూర్తి విందు భోజనం అందించబోతుందని అనౌన్స్ మెంట్ వీడియో సూచిస్తోంది. విజువల్స్ గ్రాండ్‌గా వున్నాయి, టాప్ క్లాస్ ప్రొడక్షన్, సాంకేతిక ప్రమాణాలతో అనౌన్స్ మెంట్ కాన్సెప్ట్ యూనిక్ గా వుంది.సోల్‌ఫుల్ లవ్ స్టోరీగా రూపొందనున్న ఈ సినిమా సిద్దుని కొత్త అవతార్‌లో ప్రెజెంట్ చేస్తుంది. ఇందులో అందమైన భావోద్వేగాలతో పాటు సోషల్ ఎలిమెంట్స్, రిలేషన్స్ వుంటాయి. ఒక అబ్బాయి, అమ్మాయి కథతో పాటు స్నేహం, కుటుంబం, త్యాగం, సెల్ఫ్ లవ్ కి సంబధించిన కథ ఇది.ఈ సినిమాలో రాశి ఖన్నా, కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్టార్ కంపోజర్ థమన్ ఎస్ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ డీవోపీ యువరాజ్ జె ఛాయాగ్రహణం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి అర్చనరావు కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తున్నారు.'తెలుసు కదా' రిఫ్రెష్ కథాంశంతో, టాప్ క్లాస్ సాంకేతిక ప్రమాణాలతో సినీ అభిమానుల మనసులని గెలుచుకోవడానికి సిద్ధంగా ఉంది.మరికొద్ది వారాల్లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. తారాగణం: సిద్దు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి

# 'నేనెక్కడున్నా' విడుదల

సీనియర్ హిందీ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి తెలుగు చలన చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్న సినిమా 'నేనెక్కడున్నా'. మాధవ్ కోదాడ దర్శకత్వం వహించారు. ఆయనకూ తొలి చిత్రమిది. తెలుగు, హిందీ భాషల్లో సినిమా రూపొందింది. ఈ చిత్రంలో ఎయిర్ టెల్ ఫేమ్ సశా ఛెత్రి కథానాయిక. కె.బి.ఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. నవంబర్ 17న థియేటర్లలో సినిమాను విడుదల చేయనున్నారు. దర్శకుడు మాధవ్ కోదాడ మాట్లాడుతూ ''జర్నలిజం & పాలిటిక్స్ నేపథ్యంలో తెరకెక్కించిన సస్పెన్స్ థ్రిల్లర్ ఇది. సశా ఛెత్రి , మిమో చక్రవర్తి ఇద్దరూ జర్నలిస్ట్ పాత్రల్లో కనిపిస్తారు. మొదటి నుంచి చివరివరకు ప్రేక్షకుల ఊహకు అందని మలుపులతో ఉత్కంఠభరితంగా సినిమా సాగుతుంది. స్త్రీలకు బాగా కనెక్ట్ అయ్యే విమెన్ ఓరియెంటెడ్ సినిమా ఇది . దాంతోపాటు జర్నలిజంపై రాజకీయాల ప్రభావం ఎలా ఉంటుందనేది సినిమాలో చూపించాం " అన్నారు. చిత్ర నిర్మాత మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ''సినిమా ఫస్ట్ కాపీ రెడీ అయ్యింది. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేశాం. ముంబై, హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో చిత్రీకరణ చేశాం. స్టోరీ , మ్యూజిక్, విజువల్స్, డైరెక్షన్ మా సినిమాకు బలం. ప్రముఖ కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్ నృత్య దర్శకత్వంలో రష్యన్ బెల్లీ డాన్సర్లతో చేసిన పబ్ సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. నవంబర్ 17న తెలుగు , హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా చిత్రాన్ని విడుదల అవుతోంది '' అని చెప్పారు. మురళీ శర్మ, మహేష్ మంజ్రేకర్, ప్రదీప్ రావత్, శయాజీ షిండే, అభిమన్యు సింగ్, రాహుల్ దేవ్, బ్రహ్మానందం,తనికెళ్ళ భరణి, పోసాని కృష్ణమురళి, సీ.వీ.ఎల్. నరసింహారావు, రవి కాలే, భాను చందర్, రమణ చల్కపల్లి, మిలింద్ గునాజి, మిహిర, ఉత్తర తదితరులు నటించిన ఈ చిత్రానికి డాన్స్ : ప్రేమ్ రక్షిత్, లిరిక్స్ : సుద్దాల అశోక్ తేజ, స్టంట్స్ : శంకర్ & మాధవ్ కోదాడ, ఎడిటింగ్ : ఫిల్మీ గ్యాంగ్ స్టర్స్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ : జయపాల్ నిమ్మల, సంగీతం : శేఖర్ చంద్ర, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ : రాజేష్ ఎస్.ఎస్, సమర్పణ : కె.బి.ఆర్, నిర్మాత : మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి, స్టోరీ స్క్రీన్ ప్లే డైలాగ్స్ డైరెక్షన్ : మాధవ్ కోదాడ.



# సెట్‌లో కొట్లాడుకున్న హీరోయిన్లు.. ఎవరా ఇద్దరు?

కరీనా, ప్రియాంక.. ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇది బాలీవుడ్ మాట. అప్పట్లో ఈ ముద్దుగుమ్మలు కలిసి 'ఐత్రాజ్' అనే సినిమాలో నటించారు. ఆ సినిమా నిర్మాణ సమయంలో వీరిద్దరూ సెట్‌లో పడి కొట్టుకున్నారని అప్పట్లో ఓ న్యూస్ బాగా వినపడింది. ఆ తర్వాత కూడా వీరిమధ్య అడపాదడపా గొడవలు జరిగాయని చెబుతుంటారు. ఎట్టకేలకు ఈ విషయంపై ఇన్నాళ్లకు స్పందించింది కరీనా. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ విషయంపై మాట్లాడింది కరీనా. 'ప్రియాంక, నేనూ కొట్లాడుకున్న మాట అవాస్తవం. మా ఇద్దరికీ ఎప్పుడూ గొడవ జరగలేదు. అప్పట్లో వృత్తిపరంగా మా మధ్య గట్టి పోటీ ఉండేది. ఇద్దరం నువ్వానేనా అనేలా నటించేవాళ్లం. తగ్గట్టే మాకు మంచి పాత్రలు దొరికాయి. మా పోటీని చూసి, మాపై కొందరు లేనిపోనివి సృష్టించి రాసేవారు. అవే నిజమని ఇప్పటికీ కొందరు నమ్ముతున్నారు' అంటూ తన మనసులోమాట బయట పెట్టింది కరీనా. ఇంకా మాట్లాడుతూ 'సినిమా అంటేనే వైకుంఠపాళీ. ప్రతిసారీ ఇక్కడ గెలవలేం. ఒక్కోసారి ఘోరమైన ఓటములు ఎదురవుతాయి' అని చెప్పుకొచ్చింది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com